Aum Sri Sai Ram
**Sri Sathya Sai Seva Organisations**
ANDHRA PRADESH

**Er.S.G.Chalam**, B.E.,
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

Circular No-02/SP/AP Dt: 12.01.2020

# 108 సార్లు శ్రీ సత్యసాయి గాయత్రి తండూలార్చన

**To**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్ని జిల్లాల బాలవికాస్ సమన్వయకర్తలకు,

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులందరికీ సాయిరాం !

**విషయం : 02-02-2020 ఆదివారం నాడు 108 సార్లు శ్రీ సత్యసాయి గాయత్రి తండూలార్చన.**

స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మనము నిర్వహించుకొనుచున్న 108 సార్లు సాయి గాయత్రి తండూలార్చన కార్యక్రమమును 02-02-2020 ఆదివారం నాడు మునపటి లాగానే నిర్వహించుకొనవలసివున్నది. ఇందుకు గాను ప్రతి సంవత్సరం మాదిరి గానే సూచనలు యదావిధిగానే ఉంటాయి. 02-02-2020 ఆదివారం నాడు ఉదయం గం.10-00 ని.ల కు ఖచ్చితంగా మీ మీ సమితులలో/ భజనమండలులలో లేదా జిల్లా కేంద్రములలో సమితి, భజనమండలి కన్వీనర్/ జిల్లా బాలవికాస్ సమన్వయకర్త/ జిల్లా బాలవికాస్ సహ సమన్వయకర్త ల ఆధ్వర్యంలో నిర్వహించవలెను.రాష్ట్ర స్థాయిలో అందరూ ఇదే విధంగా ఒకే సమయంలో నిర్వహించవలెను.

సూచనలు :

- బాలవికాస్ విద్యార్థులకు, పూర్వవిద్యార్థులకు, సమితి/ భజన మండలి సభ్యులకు మరియు బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రులకు కనీసం 15 రోజులు ముందుగా సమాచారం తెలియజేయాలి.
- వస్త్ర ధారణ : అందరు తెల్లటి దుస్తులు ధరించవలెను.
- వీలైనచో బాలవికాస్ పిల్లలు తమ తల్లిదండ్రుల అనుమతితో కొంత మోతాదులో బియ్యమును తీసుకొనిరమ్మని ( గురువులు కిలో, అరకిలో మోతాదు తెలపాలి) తెలియజేయండి.
- సమితి/భజనమండలి/ బాలవికాస్ కేంద్రములలో గురువులు బియ్యమును ఏర్పాటు చేయవలెను. ఒకవేళ ఎవరైనా పిల్లలు తీసుకొని రాలేనిచో వారికి ఉపయోగపడతాయి..
- సమితి/భజనమండలి ఈ తండూలార్చనకు వేదికగా ఏర్పాటు చేసుకోవలెను.

- వీలైనచో వాటర్ బాటిల్స్ పిల్లలు తెచ్చుకొనునట్లు చూడవలెను.
- కార్యక్రమ నిర్వాహకులు,గురువులు అందరూ కూడా పిల్లలతో పాటి కూర్చుని గాయత్రి మంత్ర జపమును చేయునట్లు ఏర్పాట్లు చేసుకొనవలెను. జప సమయంలో మధ్యలో ఎవరు నిలబడరాదు. క్రమశిక్షణతో ఈ కార్యక్రమమును నిర్వహించుకొనవలెను.
- పిల్లలకు ప్రసాదమును మీ అనుకూలమును బట్టి ఏర్పాటు చేసుకొనవచ్చు.
- తండూలార్చన చేసిన బియ్యమును తర్వాత వచ్చే ఆదివారం నాడు నారాయణ సేవలో కాని, శ్రీ సత్యసాయి అమృతకలశంలో కాని ఉపయోగించవచ్చు.ఈవిషయమును తండూలార్చన అనంతరం పిల్లలకు, తల్లిదండ్రులకు తెలియజేయవలెను.
- మంచి కెమెరాను ఏర్పాటు చేసి 2-3 ఫోటోలను తీయించవలెను.
- స్వామి వారి ప్రతిమను/ ఫోటోను పూల మాలతో అలంకరించవలెను. పిల్లలందరికీ స్వామి వారి ఫోటో ని , పేపర్ ప్లేట్స్ ని , బియ్యము (అవసరమైనచో )ఇచ్చి ఒక వరుసలలో కూర్చోబెట్టవలెను.

కార్యక్రమ ప్రణాళిక :

- ఉ. గం.10.00 లకు ఖచ్చితంగా మూడు సార్లు ఓంకారమును జపించవలెను.
- జ్యోతి ప్రజ్వలనను బాలవికాస్ పిల్లల చేత గాని, తల్లిదండ్రుల చేత గాని చేయించవలెను.
- స్వామి వారి స్వరంతో ఉన్నటువంటి గాయత్రి మంత్రమును స్వామి వారి ఆడియోని ప్లే చేసి 9 సార్లు అందరూ పలుక వలెను ( ఫాలో అవ్వాలి) (Audio Enclosed)
- తర్వాత అందరూ 108 సార్లు సాయి గాయత్రి మంత్రమును జపించవలెను.
- "అసతోమా సద్గమయా" శాంతి మంత్రమును చెప్పాలి.
- అనంతరం 10 ని.లు ఎవరైనా ఒక మంచి బాలవికాస్ గురువు / సాయి భక్తులు ఎవరైనా పిల్లలకు గాయత్రి మంత్ర విశిష్టతను పిల్లలకు సోదాహరణంగా వివరించునట్లు ఒకరిని ఏర్పాటు చేయవలెను.
- ఎవరైనా పిల్లలు లేదా గురువులు లేదా తల్లిదండ్రులు ఇద్దరు లేదా ముగ్గురు గాయత్రి మంత్ర జపము యొక్క అనుభవమును అందరితో పంచుకొనవచ్చు.
- పిల్లలు అందరూ ప్రతి రోజు సాయి గాయత్రి మంత్ర ఉచ్చారణ చేయునట్లు ప్రతిజ్ఞ చేయించవలెను. దీని వల్ల పిల్లలలో ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

- స్వామి వారు స్వయంగా పాడిన రెండు భజనలు ప్లే చేసి అందరు పలుకవలెను.(files Enclosed)
- మంగళ హారతి – ఎవరైనా తల్లిదండ్రులు లేక బాలవికాస్ విద్యార్థి.
- సమస్త లోకా సుఖినో భవంతు - 3 సార్లు
- జై బోలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీ కి జై.
- విభూతి మంత్రం - 3 సార్లు - విభూతి ప్రసాద వితరణ – బాల బాలికలు విడి విడిగా
- ప్రసాద వితరణ

ఈ కార్యక్రమములో మీ మీ జిల్లాలలో పాల్గొన్న బాలవికాస్ విద్యార్థుల, తల్లిదండ్రుల, స్వామి భక్తుల మరియు సమితి సభ్యుల సంఖ్యను అన్ని సమితుల/ భజనమండలుల నుండి జిల్లా సమన్వయకర్తలు సేకరించి మొత్తం సంఖ్యను అదే రోజు మధ్యాహ్నం గం.03-00 ని.ల లోపల రెండు లేదా మూడు మంచి ఫోటోలతో బాలవికాస్ రాష్ట్ర సమన్వయకర్త కు పంపవలెను.

Ever in Sai Seva

(S.G.CHALAM)